# పౌరహక్కుల సంఘం కన్వీనర్ ప్రొఫెసర్ శేషయ్యకు జోహార్లు

**పౌరహక్కుల** సంఘం ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ శేషూరి శేషయ్య (66 సం॥లు) కరోనా కారణంగా 10-10-20న మరణించారు. పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం, రాజ్యహింసకు వ్యతిరేకంగా ఆయన పలు ఆందోళనలలో, నిజనిర్ధారణ కమిటీల్లో పాల్గొన్నారు. 'ప్రజాస్వేచ్ఛ' మాసపత్రికకు సంపాదకులుగా పనిచేశారు. ఈ క్రమంలో అనేక సందర్భాల్లో ప్రభుత్వ, పోలీసు దాడులకు గురయ్యారు. పౌరహక్కుల సంఘానికి రాజీనామా చేయాలంటూ అనేక మార్లు వచ్చిన బెదిరింపులను ఖాతరు చేయకుండా నిబ్బరంగా నిలిచారు. బహుముఖ ప్రజ్ఞా పాటవాలు కలిగిన ప్రొఫెసర్ శేషయ్య మరణం పట్ల సిపిఐ(ఎం-ఎల్) తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారికి జోహార్లర్పిస్తోంది. వారి సంస్థకు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది.

**ఎస్.ఝాన్సి**

**15-10-2020**

**సిపిఐ(ఎం-ఎల్)**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటి**

★ ★ ★